క్లుప్తంగా

వేధింపులు సహించొద్దు



విద్యార్థులతో షీటీం సభ్యులు, సిబ్బంది

సోన్: ఆకతాయిలు వేధిస్తే సహించకుండా ధైర్యంగా డయల్ 100కు ఫిర్యాదు చేయాలని షీటీం ఇన్‌చార్జి ఎస్సై పి.సుమాంజలి అన్నారు. మండలంలోని న్యూవెల్మల్ బొప్పారం ఉన్నత పాఠశాలలో గుడ్ టచ్, బ్యాడ్ టచ్ తో పాటు పలు అంశాలపై కల్పించారు. వారు మాట్లాడుతూ ఆపదలో షీటీం నెంబర్ 87126 59550కు ఫోన్ లేదా మెసేజ్ చేయాలని సూచించారు. ప్రధానోపాధ్యాయుడు విద్యాసాగర్, హెడ్‌కానిస్టేబుల్ లింగయ్య, సిబ్బంది రమాదేవి, రాధిక తదితరులున్నారు.

నిల్వనీటిని పారబోయండి



నీటిని తొలగిస్తున్న అధికారులు

తానూరు: రోగాలు వ్యాప్తి చెందకుండా పరిశుభ్రత పాటించడంతోపాటు నిల్వనీటిని పారబోయాలని ఎంపీవో మోహన్‌సింగ్ అన్నారు. శుక్రవారం మండలంలోని దాగాం గ్రామంలో పర్యటించి మురికి కాలువలను పరిశీలించారు. తడి, పొడి చెత్తను సేకరించి సేంద్రియ ఎరువులు తయారు చేయాలని ఆయన పేర్కొన్నారు. అనంతరం మహిళలకు చీరలు, యువతకు స్పోర్ట్స్ కిట్లు పంపిణీ చేశారు. సర్పంచ్ సావిత్రిబాయి, సాయినాథ్, కార్యదర్శి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

యాదవులు తరలిరావాలి

నిర్మల్‌టౌన్: హైదరాబాద్‌లోని శుభం కన్వెన్షన్ హాల్ నాగోల్‌లో ఈనెల 8న నిర్వహించే యదువంశ యువగళం వార్షికోత్సవానికి యాదవులు తరలిరావాలని ఆ సంఘం నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని యాదవ సంఘ భవనంలో వార్షికోత్సవానికి సంబంధించిన చలో హైదరాబాద్ పోస్టర్ ఆవిష్కరించారు. ఆ సంఘం నాయకులు మంచాల శ్రీకాంత్ యాదవ్, శ్రీ నివాస్ యాదవ్, అనంతుల లక్ష్మణ్ యాదవ్, మనోజ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

నిర్మల్ డాక్టర్‌కు పీజీలో సీటు



శ్రీకాంత్

నిర్మల్‌ఖిల్లా: పట్టణానికి చెందిన డాక్టర్ చుక్కా శ్రీకాంత్ మెడికల్ పీజీ సీటు సాధించారు. పీజీ ప్రవేశపరీక్ష ఫలితాల్లో ప్రతిభ కనబరిచి ఎమ్మెస్ ఆర్థోపెడిక్స్ విభాగంలో మహబూబ్‌నగర్ జిల్లాలోని ఎస్వీఎస్ పీజీ వైద్య కళాశాలలో ఇటీవల సీటు పొందారు. ఈయన జిల్లాలోని పలు పీహెచ్‌సీల్లో వైద్యాధికారిగా పనిచేశారు.

'ల్యాబ్‌లపై చర్యలు తీసుకోండి'

కడెం: మండల కేంద్రంలో అనుమతుల్లేకుండా నిర్వహిస్తున్న ల్యాబ్‌లపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు సునారికారి రాజేశ్ ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. ల్యాబ్ టెక్నీషియన్లు ఇష్టారాజ్యంగా ల్యాబ్‌లు నడిపిస్తూ అమాయక ప్రజలను దోచుకుంటున్నారని ఆరోపించారు.

రేషన్ దుకాణాలు తనిఖీ

కుభీర్: మండల కేంద్రంలోని మూడు చౌకధరల దుకాణాలను డీటీ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి ప్రకాశ్ తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఇప్పటివరకు పంపిణీ చేసిన బియ్యం వివరాలు, గత నెలలో మిగిలిన స్టాక్ వివరాలు తెలుసుకున్నారు. డీలర్ల పేరిట ఇతరులు నడుపుతున్నట్లు ఎవరైనా ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్న పెంబి జెడ్పీటీసీ

ఖానాపూర్: హైదరాబాద్‌లో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఆ పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుల సమావేశంలో పెంబి జెడ్పీటీసీ జానుబాయి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి డబుల్ ఇంజిన్ సర్కార్ అధికారంలోకి రావడ మే లక్ష్యంగా అందరూ పనిచేయాలని సమావే శంలో తెలిపినట్లు జానుబాయి పేర్కొన్నా రు.

వినతిపత్రం అందజేత

కడెం: మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మెన సురేశ్ శుక్రవారం కడెంలోని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రాధ, మండలాధ్యక్షురాలు లత తదితరులు ఉన్నారు.

సమస్యలు తెలుసుకున్న చైర్మన్

నిర్మల్‌టౌన్: జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ మార్గ్ రోడ్డు నెంబర్11లో శుక్రవారం మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్ పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీవాసుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. త్వరలో మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి సహకారంతో పట్టణంలోని 42 వార్డుల్లో రోడ్లు, డ్రెయినేజీ, కల్వర్టుల అభివృద్ధి పనులు చేపడుతామని పేర్కొన్నారు.

అల్పాహారంతో విద్యార్థులకు ఆరోగ్యం

- ముధోల్ ఎమ్మెల్యే జి.విఠల్‌రెడ్డి



భైంసారూరల్: దేగాం ఉన్నత పాఠశాలలో అల్పాహారం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి

భైంసారూరల్: సర్కారు పాఠశాలల్లో ప్రభుత్వం ప్రవేశపెట్టిన అల్పాహారంతో విద్యార్థులు ఆరోగ్యవంతులుగా మారి చదువుపై పూర్తి స్థాయిలో దృష్టి సారిస్తారని ఎమ్మెల్యే జి.విఠల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని దేగాం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్యే అల్పాహారం ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులకు నాణ్యమైన అల్పాహారం అందించాలని సిబ్బందికి సూచించారు.

బతుకమ్మ చీరల పంపిణీ..

మండలంలోని దేగాం గ్రామంలో ఎమ్మెల్యే విఠల్ రెడ్డి మహిళలకు బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. ఇప్పటికే అన్ని గ్రామాలకు బతుకమ్మ చీరలు వచ్చాయని పేర్కొన్నారు. సర్పంచ్ శ్రీనివాస్, జెడ్పీసీఈఓ సుధీర్‌బాబు, ఎంఈఓ సుభాష్, ప్రధానోపాధ్యాయుడు విశ్వనాథ్ నాయకులు పాల్గొన్నారు.

కుభీర్: ప్రజాసంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం తహసీల్దార్ కార్యాలయంలో పలువురు లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు, ఇళ్లస్థలాల పట్టాలు, బతుకమ్మ చీరలను పంపిణీ చేసి మాట్లాడారు.

ఈ సందర్భంగా కొత్తగా ప్రకటించిన మాలేగాం మండలంలో తమను కలుపవద్దని.. తాము కుభీర్ మండలంలోనే కొనసాగుతామని గొడ్సర గ్రామస్తులు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందించారు. అనంతరం తమ సమస్యలు పరిష్కరించాలని ఆశవర్కర్లు సైతం వినతిపత్రం ఇచ్చారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ హల్కాతాయి, తహసీల్దార్ సోము, పీఏసీఎస్ చైర్మన్ రేకుల గంగాచరణ్, మాజీ జెడ్పీటీసీ చవాన్ శంకర్, విజయ్ తదితరులు ఉన్నారు.

దుకాణ సముదాయానికి శంకుస్థాపన

భైంసాటౌన్: భైంసా వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన దుకాణ సముదాయ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి ఏఎంసీ చైర్మన్ రాజేశ్‌బాబు శుక్రవారం భూమిపూజ చేసి శిలాఫలకం ఆవిష్కరించారు. గాంధీగంజ్ ఎదుట కాటన్‌యార్డు స్థలంలో రూ.2.30 కోట్లతో 25 దుకాణ సముదాయాలు నిర్మించనున్నట్లు వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ సుదర్శన్ పటేల్, మాజీ చైర్మన్ కృష్ణ, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షులు ఫారూక్, పీఏసీఎస్ చైర్మన్ దేవేందర్‌రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

ఆడబిడ్డల కోసం మరిన్ని పథకాలు

లోకేశ్వరం: త్వరలో సీఎం కేసీఆర్ ఆడబిడ్డల కోసం మరిన్ని సంక్షేమ పథకాలు ప్రవేశపెడతారని ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతువేదికలో 14,809 మందికి బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. మండల కేంద్రంలో నిర్మించే గౌడ సంఘం భవన నిర్మాణానికి రూ.మూడు లక్షలు మంజూరు చేశారు. మన్మద్‌లో పీఏసీఎస్ నిధులు రూ.23 లక్షలతో నిర్మించిన గోదాంను ప్రారంభించారు.

బీఆర్ఎస్‌లో చేరిక

మండలంలోని బామ్ని(కే) గ్రామ ఉపసర్పంచ్ వినోద్‌తో పాటు 20 మంది బీజేపీ కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎంపీడీవో సోలమాన్ రాజ్, శ్యాంసుందర్, సర్పంచ్‌ల సంఘం మండలాధ్యక్షుడు భుజంగ్‌రావు, బీఆర్ఎస్ కన్వీనర్ భుజంగ్‌రావు, ఏపీఎం మల్లేశ్, సర్పంచ్‌లు శేఖర్‌రెడ్డి, ముత్తగౌడ్, వెంకట్‌రావు, సంగెం నర్సయ్య, సునీత గౌడ సంఘం మండలాధ్యక్షుడు శంకర్‌గౌడ్, నాయకులు పాల్గొన్నారు.

గిరిజన కళాశాల భవనానికి భూమిపూజ

ముధోల్: మండల కేంద్రంలో రూ.ఐదు కోట్లతో నిర్మించే తెలంగాణ గిరిజన కళాశాల భవనానికి శుక్రవారం ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి భూమిపూజ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ అయేషా అఫ్రోజ్‌ఖాన్, జెడ్పీటీసీ సురేందర్‌రెడ్డి, సర్పంచ్ రాజేందర్, ఎంపీటీసీ శ్రీనివాస్‌గౌడ్, వైస్ ఎంపీపీ రవీందర్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యులు మగ్దూమ్, బీఆర్ఎస్ భైంసా పట్టణ అధ్యక్షులు ఎండీ ఫారూక్ అహ్మద్, ఆసిఫ్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

అర్హులకు గృహలక్ష్మి మంజూరు



మంజూరు పత్రాలతో లబ్ధిదారులు

నర్సాపూర్(జి): అర్హులకు గృహలక్ష్మి పథకం మంజూరు చేస్తున్నట్లు ఎంపీపీ కొండ్ర రేఖ, జెడ్పీటీసీ సభ్యులు చిన్నరామయ్య పేర్కొన్నారు. శుక్రవారం మండలకేంద్రంలోని ఎంపీపీ కార్యాలయ ఆవరణలో మొదటి విడతలో గృహలక్ష్మి కింద 132 మంది లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. నర్సాపూర్(జి)కి చెందిన 57 మందికి, కుస్లీకి చెందిన 22మందికి, అంజనీతండాకు చెందిన 11 మందికి, రాంపూర్‌కు చెందిన 15మందికి, టెంబురినికి చెందిన 27 మంది లబ్ధిదారులకు గృహలక్ష్మి మంజూరు పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వనజ, ఎంపీటీసీ మల్లేశ్, కోఆప్షన్ సభ్యులు ఫసి, పంచాయతీ కార్యదర్శులు వీణ, కిరణ్‌కుమార్, సంస్కృతి, నవనీత్ కుమార్, శైలజ తదితరులు పాల్గొన్నారు.

'అప్పుల కుప్పగా తెలంగాణ'



కాంగ్రెస్‌లో చేరిన నాయకులతో శ్రీహరిరావు

సారంగపూర్: బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందని డీసీసీ అధ్యక్షుడు శ్రీహరిరావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రానికి చెందిన ట్రాక్టర్స్ యూనియన్ అసోసియేషన్ సభ్యులతో పాటు సాయినగర్, హనుమాన్‌తండా, మహవీర్‌తండాలకు చెందిన పలువురు జెడ్పీటీసీ రాజేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. జిల్లా కేంద్రంలోని తన నివాసంలో శ్రీహరిరావు వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తుందని అన్నారు. వారి వెంట నాయకులు హాదీ, మారుతి, నర్సయ్య, తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

సారంగపూర్ మండలంలోని వంజర్‌కు చెందిన రమేశ్ రోడ్డు ప్రమాదంలో గాయపడి నిర్మల్‌లోని స్వప్న ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. శ్రీహరిరావు ఆసుపత్రికి వెళ్లి బాధితుడిని పరామర్శించి రూ.10వేలు అందజేశారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజేశ్వర్, హాదీ, విలాస్‌రావు ఉన్నారు.

పోలీసులకు సన్మానం

ఖానాపూర్: పట్టణంలో ఇటీవల గణేశుడి నవరాత్రి ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతంగా నిర్వహించేందుకు కృషి చేసిన పోలీసు అధికారులు, సిబ్బందిని హిందూ ఉత్సవసమితి ఆధ్వర్యంలో శుక్రవారం సన్మానించారు. సీఐ మోహన్, ఎస్సైలు లింబాద్రి, రజనికాంత్, రాజు, సిబ్బందిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎం.సురేశ్, వెంకటేశ్వర్లు, రాజశేఖర్, శ్రీనివాస్, రాజేందర్, కృష్ణ, తదితరులు ఉన్నారు.

ఆయిల్‌పాం సాగుకు ముందుకురండి

లక్ష్మణచాంద: రైతులు ఆయిల్‌పాం సాగుకు ముందుకు రావాలని ఏవో ఎం.ప్రవీణ్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని పార్‌పెల్లిలో రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎప్పుడు ఒకే రకమైన పంటలు సాగు చేయకుండా వాణిజ్య పంటలైన ఆయిల్‌పాం, పండ్ల తోటలు సాగు చేయాలని సూచించారు. అంతకు ముందు గ్రామంలో రైతు ఉత్పత్తిదారుల సంఘం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ రాజేందర్ యాదవ్, ఏఈవోలు పవిత్ర, ఉమామహేశ్వరి, సీఈవో శ్రీలేఖ, ఆయిల్‌పాం కంపెనీ ప్రతినిధి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

జీయర్ గురుకులంలో వైద్య శిబిరం



కంటి పరీక్షలు చేస్తున్న వైద్యుడు

కడెం: మండలంలోని అల్లంపల్లి జీయర్ గురుకుల పాఠశాల ఆవరణలో శుక్రవారం ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. రేకుర్తి కంటి ఆసుపత్రి సహకారంతో, లయన్స్ క్లబ్ జన్నారం, జీయర్ గురుకులం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ శిబిరానికి సమీప గ్రామాల ప్రజలు తరలివచ్చారు. వైద్యులు కంటి పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ఆపరేషన్ నిమిత్తం 30 మందిని రేకుర్తి ఆసుపత్రికి బస్సులో పంపించారు. లయన్స్ క్లబ్ ఉప గవర్నర్ నడిపెల్లి వెంకటేశ్వరావు, క్లబ్ అధ్యక్షుడు శెట్టి రాజశేఖర్, సుగుణాకర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, అంజిత్‌రావు, సుధీర్, రాంసింగ్ పాల్గొన్నారు.

చిచ్చు రేపుతున్న కొత్త మండలం

- మూడు గ్రామాల్లో ప్రారంభమైన లొల్లి
- గొడ్సర, పల్సిలో రాస్తారోకోలు



గొడ్సరలో రోడ్డుపై ధర్నా చేస్తున్న గ్రామస్తులు

కుభీర్: మండలంలోని మాలేగాంను కొత్త మండలంగా ఏర్పాటు చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. అప్పటి నుంచి గొడ్సర, పల్సి, సొనారి గ్రామాల్లో నిరసనలు కొనసాగుతూనే ఉన్నాయి. శుక్రవారం గొడ్సర, పల్సి గ్రామస్తులు తమ తమ ఊర్లలో నిరసన తెలిపారు.

కొత్త మండలమైన మాలేగాంలో కాకుండా తమను కుభీర్‌లో ఉంచాలని గొడ్సర గ్రామస్తులు.. మాలేగాం కన్నా పెద్దదైన తమ గ్రామాన్నే మండలంగా ప్రకటించాలని పల్సి గ్రామస్తులు తమ ఊర్లలో ధర్నా నిర్వహించారు.

పల్సికి మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న సొనారి గ్రామానికి పల్సి గ్రామస్తులు వెళ్లి మాకు మద్దతివ్వాలని కోరారు. కానీ సొనారి సర్పంచ్ గ్రామసభ నిర్వహించకుండా మాలేగాం మండలం ఏర్పాటుకు అనుకూలంగా తీర్మానం ఇవ్వడంపై సొనారి గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులు రెండు గ్రామాలకు వెళ్లి సర్ది చెప్పడంతో వారు ఆందోళన విరమించారు.

బతుకమ్మ చీరల పంపిణీ



చామన్‌పెల్లిలో పంపిణీ చేస్తున్న గంగాధర్



కుంటాలలో పంపిణీ చేస్తున్న సర్పంచ్ సమత



తానూరులో పంపిణీ చేస్తున్న సర్పంచ్ విఠల్

లక్ష్మణచాంద: ప్రభుత్వం ఆడబిడ్డలకు అందించిన బతుకమ్మ చీరలను శుక్రవారం మండలంలోని చామన్‌పెల్లిలో సర్పంచ్ గంగాధర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహిళలు సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

తానూరు: మండల కేంద్రంలో శుక్రవారం మహిళలకు బతుకమ్మ చీరలను సర్పంచ్ విఠల్ పంపిణీ చేశారు. మాజీ సర్పంచ్ రాములు, పంచాయతీ కార్యదర్శి జలంసింగ్ తదితరులు పాల్గొన్నారు.

కుంటాల: మండలంలోని ఆయా గ్రామాల్లో శుక్రవారం మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు సమత, కనీస్ ఫాతిమా, ప్రదీప్‌కుమార్, దాసరి కిషన్, ఆనంద్ రావు పటేల్, పెద్ది కాపు మల్లేశ్, బక్కి సునీత, హైమద్, శృతి తదితరులు పాల్గొన్నారు.

ఖానాపూర్: పట్టణంలోని పలు వార్డుల్లో శుక్రవారం బతుకమ్మ చీరలను మహిళలకు పంపిణీ చేశారు. మున్సిపల్ చైర్మన్ అంకం రాజేందర్, మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్‌లీడర్ చిన్నం సత్యం, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు పరిమి సురేశ్, కౌన్సిలర్ సంకీర్తన చీరలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఖానాపూర్ పీఏసీఎస్ వైస్ చైర్మన్ కరిపె శ్రీనివాస్, సుమన్, రాములు, సందీప్, రాము, జలేందర్, ప్రసాద్, శ్రీధర్, సురేశ్ తదితరులు ఉన్నారు.

దస్తురాబాద్ మండలంలో..

దస్తురాబాద్: మండలంలోని బుట్టాపూర్, పెర్కపల్లె, మల్లాపూర్ గ్రామాల్లో శుక్రవారం సర్పంచ్‌లు మహిళలకు బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు బాదం నిరోష, అప్పని ప్రభాకర్, భూమేశ్, ఉప సర్పంచ్‌లు నరేశ్, సుమలత, గంగన్న తదితరులు పాల్గొన్నారు.

రహదారులపై ఆశవర్కర్ల బైఠాయింపు



లక్ష్మణచాందలో బైఠాయించిన ఆశవర్కర్లు

లక్ష్మణచాంద: తమకు నెలకు రూ.18వేలు, హెల్త్ కార్డు, ప్రమాదబీమా అందించాలని ఆశవర్కర్లు చేపట్టిన నిరసన కొనసాగుతోంది. శుక్రవారం తహసీల్దార్ కార్యాలయ సమీపంలోని రోడ్డుపై బైఠాయించారు. ప్రభుత్వం తమ సమస్యలపై స్పందించాలని కోరారు. ఆశవర్కర్ల సంఘం మండల అధ్యక్షురాలు విజయ, ఉపాధ్యక్షురాలు లక్ష్మి, కోశాధికారి శారద, సుమలత పాల్గొన్నారు.

కుంటాల: మండలంలోని కల్లూర్‌లో జాతీయ రహదారిపై లోకేశ్వరం, కుంటాల మండలాల ఆశవర్కర్లు రాస్తారోకో నిర్వహించారు. సీఐటీయూ నాయకుడు మురళి, ఆయా మండలాల అధ్యక్షులు ఇంద్రమాల, నంద తదితరులు పాల్గొన్నారు.

సారంగపూర్: మండల కేంద్రంలో శుక్రవారం నిర్మల్–స్వర్ణ రహదారిపై ఆశవర్కర్లు బైఠాయించి నిరసన తెలిపారు. వారికి బీజేపీ నాయకుడు వీరయ్య, ఎంపీటీసీ సభ్యురాలు సామల పద్మ మద్దతు తెలిపారు. నిరసన విషయం తెలుసుకున్న ఏఎస్సై వసంత్ అక్కడకు వెళ్లి ఆందోళనకారులను చెదరగొట్టారు. వారు మాట్లాడుతూ చాలీచాలని పారితోషికంతో ఆశవర్కర్లకు కుటుంబాల పోషణ భారంగా మారిందని పేర్కొన్నారు.

కుభీర్: తహసీల్దార్ కార్యాలయం ఎదుట చేపట్టిన దీక్ష కొనసాగుతోంది. మండల కేంద్రానికి వచ్చిన ఎమ్మెల్యే విఠల్‌రెడ్డికి వారు సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం అందించారు. సులోచన, గిరిజ, లక్ష్మి, మంగళ, గంగామణి ఉన్నారు.

ఆశవర్కర్ల భిక్షాటన

భైంసాటౌన్: తమ డిమాండ్లు నెరవేర్చాలంటూ ఆశవర్కర్లు రోజుకో తీరుగా నిరసన తెలుపుతున్నారు. శుక్రవారం పట్టణంలోని పలు ప్రైవేట్ ఆస్పత్రులు, వ్యాపారుల వద్ద భిక్షాటన చేసి నిరసన తెలిపారు.

ఖానాపూర్: పట్టణంలోని జగన్నాథ్‌రావు చౌరస్తాలో శుక్రవారం ఆశవర్కర్లు రాస్తారోకో నిర్వహించారు. సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మెన సురేశ్, రజిత, కమల, వినోద, మమత ఉన్నారు.

ముధోల్: మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఆశవర్కర్లు రాస్తారోకో నిర్వహించారు. దీంతో వాహనాలు నిలిచిపోయాయి. కార్యక్రమంలో ఆయా గ్రామాల ఆశవర్కర్లు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

అభివృద్ధి పనులకు భూమిపూజ

దస్తురాబాద్: మండలంలోని మల్లాపూర్, మున్యాల, దస్తురాబాద్ గ్రామాల్లో రూ.10లక్షలతో చేపట్టే అభివృద్ధి పనులకు సర్పంచ్‌లు భూమిపూజ చేశారు. వైస్ ఎంపీపీ రాజునాయక్, జెడ్పీటీసీ శారద, సర్పంచ్‌లు రాజమణి, భూమేశ్, శంకర్, ఉపసర్పంచ్‌లు గోపాల్, గంగన్న, బీఆర్ఎస్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఐలయ్యయాదవ్, రాజనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

'వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే'

పెంబి: వచ్చే ఎన్నికల్లో అత్యధికంగా సీట్లు గెలిచి రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి ఖాయమని ఆ పార్టీ నాయకులు జాదవ్ రాంకిషన్ నాయక్ అన్నారు. మండల కేంద్రంతోపాటు మందపల్లి, నాగాపూర్, లోతర్యతండా గ్రామాల్లో ఆయన పర్యటించారు. ఈసందర్భంగా కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను కరపత్రాల ద్వారా ప్రజలకు వివరించారు. కనకరావు, బిషన్‌రాయ్ కుమార్, మల్లయ్య, ఏమ్లానాయక్, రాంపటేల్, విజయ్‌సాగర్, శంకర్, రాజన్న తదితరులు ఉన్నారు.

హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలి

ఖానాపూర్: మండలవ్యాప్తంగా రోజురోజుకూ జ్వరాల బారిన పడే వారి సంఖ్య పెరుగుతుందని.. కలెక్టర్ స్పందించి ఖానాపూర్‌లో హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలని కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి షబ్బీర్‌పాషా, మైనార్టీ సెల్ మండలాధ్యక్షుడు సలీంఖాన్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్లి రోగులతో మాట్లాడారు. ప్రభుత్వాసుపత్రిలో మెరుగైన వైద్యం అందక ఎందరో ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లి ఆర్థికంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు.

పత్తి పంట పరిశీలన

నర్సాపూర్(జి): మండలంలోని గొల్లమాడ గ్రామంలో శుక్రవారం బాశెట్టి విజయ్ అనే రైతుకు చెందిన పత్తి పంటను ఏఈఓ చంద్యాల గణేశ్ పరిశీలించారు. పత్తిలో రసం పీల్చే పురుగులు తెల్ల దోమ, పచ్చదోమ, పేనుబంక వ్యాపించినట్లు గుర్తించారు. దీని నివారణకు లీటర్ నీటికి పిప్రోనిల్ రెండు ఎంఎల్ లేదా థైయో మిథాక్సమ్ 0.2 గ్రాములు లేదా ఫ్లోనికామిడ్ 0.3గ్రాములు లేదా ఏసిటమీప్రైడ్ 0.4 గ్రాములు లేదా ఏసీఫేట్ 1.5 గ్రాముల మందును కలిపి పంటపై పిచికారీ చేయాలని సూచించారు.

8న పాదుక దర్శనం

ముధోల్: మండల కేంద్రంతోపాటు ఆయా గ్రామాల్లో శుక్రవారం అనంత శ్రీ విభూషిత జగద్గురు రామానంద శ్రీస్వామి నరేంద్ర చార్యజీ మహరాజ్ దక్షిణపీఠం నానిజ్ ధామ్(మహారాష్ట్ర) పాదుక దర్శన కార్యక్రమ ప్రచారాన్ని జిల్లా సేవా సమితి సభ్యులు చేపట్టారు. ఈనెల 8న ముధోల్‌లోని బసవ గార్డెన్‌లో నిర్వహించే కార్యక్రమంపై గ్రామాల్లో కరపత్రాలు ద్వారా ప్రచారం చేశారు. భక్తులు హాజరై పాదుక దర్శన భాగ్యానికి పాత్రులు కావాలని ఆకాంక్షించారు.

నేడు ఫౌండేషన్ డే

నిర్మల్‌టౌన్: జిల్లా కేంద్రంలోని మారుతి ఇన్ హోటల్‌లో శనివారం అఖిల భారత ఆదివక్త పరిషత్ 31వ ఫౌండేషన్‌డే ను నిర్వహించనున్నట్లు నిర్మల్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు చంద్రశేఖర్ రావు, నిర్మల్ న్యాయవాది పరిషత్ యూనిట్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి క్రిమినల్ ట్రయల్ లాయర్స్ జస్టిస్ లక్ష్మణ్, తెలంగాణ హైకోర్టు జడ్జి జస్టిస్ సూరేపల్లి నంద హాజరవుతారని పేర్కొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక

ఖానాపూర్: పట్టణంలోని అంబేద్కర్‌నగర్ కాలనీకి చెందిన పలువురు నాయకులు శుక్రవారం బీఆర్ఎస్‌లో చేరారు. బీజేపీ ఎస్సీ విభాగం పట్టణాధ్యక్షుడు మునుగూరి భూమన్న, మాదిగ కుల సంఘం అధ్యక్షుడు బిక్కి రాజన్న, నాయకులు నల్లూరి గంగారాం, జూకింది కల్యాణ్, షెట్పెల్లి శివ, జన్నారపు ప్రవీన్, కుంటాల నాగరాజుకు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అంతకుముందు పెరక సంఘం ఆధ్వర్యంలో కులస్తులు జాన్సన్‌నాయక్‌ను శాలువతో సన్మానించారు. కానిస్టేబుల్ ఉద్యోగం సాధించిన పట్టణంలోని శివాజీనగర్ కాలనీకి చెందిన అమరవేణి శివకిరణ్‌గౌడ్‌ను జాన్సన్‌నాయక్ సన్మానించారు. కారింగుల సుమన్, జన్నారపు శంకర్, గౌరె గంగాధర్, సందీప్, బోయ జనార్దన్, రాము, జలేందర్, ప్రసాద్, దూలం శ్రీధర్, ప్రణీత్, గంగేశ్ ఉన్నారు.

దివ్యాంగుల పిల్లలు అధైర్యపడొద్దు

కుంటాల: దివ్యాంగులైన పిల్లలు అధైర్యపడొద్దని చిన్న పిల్లల వైద్య నిపుణులు సోమ సతీశ్‌కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని భవిత కేంద్రంలో ప్రత్యేక అవసరాలు కల్గిన పిల్లలకు నిర్మల్ డీక్ సెంటర్ ద్వారా వైద్య పరీక్షలు చేశారు. హెచ్ఎం సక్రపు గజేందర్, ఐఈఆర్పీ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

శబరికి అయ్యప్ప స్వాముల పాదయాత్ర

లోకేశ్వరం: మండలంలోని అబ్దుల్లాపూర్ గ్రామానికి చెందిన రవీందర్‌రెడ్డి, నోముల నవీన్‌రెడ్డి, తోట రవి, ధర్మోరకు చెందిన దాబ శంకర్ శుక్రవారం నిజామాబాద్‌లోని అయ్యప్ప ఆలయంలో గురుస్వామి రతన్ ఆధ్వర్యంలో దీక్ష స్వీకరించారు. నిజామాబాద్ నుంచి 30 మంది దీక్షాపరులు 41 రోజులపాటు నడుచుకుంటూ శబరి వెళ్లనున్నారు.

స్పోర్ట్స్ కిట్లు పంపిణీ

కడెం: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఆయా గ్రామపంచాయతీలకు స్పోర్ట్స్ కిట్లు, మహిళలకు బతుకమ్మ చీరలను ఎంపీపీ అలెగ్జాండర్ పంపిణీ చేశారు. తహసీల్దార్ రాజేశ్వరి, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఎంపీవో ఉపేందర్, సర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షుడు వేణుగోపాల్, ఆత్మ కమిటీ చైర్మన్ సతీశ్, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు రఫీక్ అహ్మద్, సర్పంచ్ శ్రీకాంత్‌యాదవ్, స్టీఫెన్, గంగన్న, లక్ష్మణ్, రాజన్న తదితరులు ఉన్నారు.

పట్టణ అభివృద్ధికి ప్రత్యేక నిధులు



పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి అల్లోల

నిర్మల్‌టౌన్: పట్టణ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయిస్తున్నట్లు మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని దివ్యనగర్‌లో రూ.40 లక్షలతో చేపట్టే సీసీ రోడ్డు పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్, కమిషనర్ రాజు, అల్లోల మురళీధర్ రెడ్డి, తిరుపతిరెడ్డి, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

అడవుల సంరక్షణ అందరి బాధ్యత

ఖానాపూర్: అడవుల సంరక్షణ మనందరి బాధ్యత అని ఎఫ్ఆర్‌వో వినాయక్ అన్నారు. వన్యప్రాణి సంరక్షణ వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం పట్టణంతోపాటు మండలంలోని సత్తనపల్లిలో అటవీశాఖ అధికారులు, సిబ్బందితో ర్యాలీ నిర్వహించారు. ఎఫ్ఎస్‌వోలు, ఎఫ్‌బీవోలు తదితరులు ఉన్నారు.

భూమిపూజ

మామడ: మండలంలోని కప్పన్‌పల్లిలో రూ.20లక్షలతో నిర్మించే గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి శుక్రవారం సర్పంచ్ లక్ష్మి భూమిపూజ చేశారు. డీసీసీబీ మాజీ చైర్మన్ రాంకిషన్‌రెడ్డి, చంద్రశేఖర్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, సాయారెడ్డి, ఎంపీవో గోవర్దన్, శ్రీలత తదితరులు ఉన్నారు.

సన్మానం

కుంటాల: మండలంలోని దౌనెల్లి గ్రామానికి చెందిన లక్ష్మణ్ ఇటీవల కానిస్టేబుల్‌గా ఎంపికయ్యాడు. శుక్రవారం గ్రామస్తులు ఆయనను సన్మానించి అభినందించారు. సర్పంచ్ హైమద్, కార్యదర్శి సురేశ్, సుదర్శన్, గంగాధర్, నితిన్, సాయన్న పాల్గొన్నారు.